بسم اللّٰہ الرحمٰن الرحیم    نحمدہٗ ونصلی علٰی رسولہ الکریم    وعلٰی عبدہ المسیح الموعود

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 13.05.2022 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) కాలములో తిరుగుబాటుదారులకు విరుద్ధంగా చేపట్టిన ప్రణాళికల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 13.05.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ హజ్రత్ అబూబక్ర్ రజియల్లాహు తఅలా అన్‌హు కాలములో తలెత్తిన కుట్రలు, వాటికి వ్యతిరేకంగా చేపట్టిన యుద్ధములలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)ను బుతాహ్ వైపు అనగా మాలిక్ బిన్ నువైరహ్ వైపు పంపు వివరములను ప్రస్తావిస్తు ఇట్లనిరి.

మాలిక్ బిన్ నువైరహ్ బనూ తమీమ్‌లోని ఒక శాఖ బనూ యర్‌బూకు చెందినవారు. హిజ్రి 9వ సం॥లో అతడు మదీనాకు వచ్చి ఇస్లాం స్వీకరించెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని తమ తెగలో జకాత్ వసూలు చేయు పదవిపై నియమించిరి. కాని వారు సల్లం మృతి చెందినప్పుడు అరబ్‌లో తిరుగుబాటు, మార్గభ్రష్టత్వము తలెత్తెను. కావున అతడు కూడ తిరుగుబాటుదారులలో చేరెను. వారు సల్లం పరమపదించిన వార్త అతనికి అందినప్పుడు అతడు సంతోషము, ఆనందముతో సంబరాలు జరుపుకొనెను. జకాత్ అనివార్యతను అంగీకరించడంతో పాటు జకాత్‌ను ముస్లిముల కేంద్రమునకు అనగా మదీనాకు పంపవలెనని ఒప్పుకొనేవారు. అలాగే బూటకపు ప్రవక్తృత్వ దావాదారి అయిన తిరుగుబాటుదారురాలు సజాహ్‌తో కలిసిపోయెను. ఆమె ఒక పెద్ద సైన్యము తీసుకొని మదీనాపై దాడి చేయాలని ఆశిస్తుండెను.

అరబ్‌లోని ఒక క్రైస్తవ మాంత్రికురాలు సజాహ్ బిన్తె హారిస్ తెగ బనూ తమీమ్‌కే చెందినవారు. బూటకపు ప్రవక్తృత్వ దావాదారులు, తిరుగుబాటుకు పాల్పడుతున్న కొందరు నాయకులలో ఆమె కూడ ఒక్కరు. వీరందరు కొంత కాలము క్రితమే అరబ్‌లో మార్గభ్రష్టత్వమునకు పాల్పడి లేదా ఈ కాలములోనే ప్రత్యక్షమైరి. తన వెంట ఒక పెద్ద సైన్యమును తీసుకొని అకస్మాత్తుగా బనూ తమీమ్ చేరుకొని ప్రవక్తృత్వ ప్రకటన చేసి తనను విశ్వసించాలని ఆహ్వానించదలచెను. ఇలా తెగ మొత్తం ఏకగ్రీవంగా తన వెంట కలిసిపోవునని భావించెను. ఉయైనహ్ వలె బనూ తమీమ్ కూడ ఇట్లు ప్రకటించడం మొదలు పెట్టెను. అనగా బనూ యర్‌బూకు చెందిన ప్రవక్తరాలు ఖురైష్ ప్రవక్త కంటే ఉత్తమురాలు. ఎందుకనగా ముహమ్మద్ సల్లం మృతి చెందారు కాని సజాహ్ బ్రతికే వుంది.

సజాహ్ తన సైన్యముతో కలిసి బనూయర్‌బూ సరిహద్దులకు చేరుకొనెను. ఆ తెగ నాయకుడైన మాలిక్ బిన్ నువైరహ్‌ను పిలిపించుకొని సంధి కుదుర్చుకొని మదీనాపై దాడి చేయు ఉద్దేశముతో తమ వెంట వెళ్ళాలని ఆహ్వానించెను. మాలిక్ సంధి ఆహ్వానమును అంగీకరించెను. కాని మదీనాపై దాడి చేయు సంకల్పమును విరమించుకోవలెనని సలహా ఇచ్చెను. ఇంకా ఇట్లనెను. మదీనాకు చేరుకొని సైన్యములను ఎదురించడం కంటే తమ తెగకు వ్యతిరేకంగా వీస్తున్న వ్యతిరేకతను అంతం చేయాలని అనెను.

మాలిక్ ఇచ్చిన ఈ సలహాను సజాహ్ ఇష్టపడుతు బనూ యర్బూతో పాటు ఇతర నాయకులను సంధి కొరకు ఆహ్వానించెను. కాని వకీ తప్ప మరెవరు ఈ ఆహ్వానమును అంగీకరించలేదు. కనుక ఆమె మాలిక్, వకీ సైన్యములతో కలిసి ఇతర నాయకులపై దాడికి పాల్పడెను. భీకర యుద్ధము జరిగెను. తద్వారా ఇరు వైపుల మంది చాలా సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ఇలా ఈ తెగల నాయకులు పరస్పరం బంధించుకొన్నారు. కొంత కాలము తర్వాతనే మాలిక్, వకీకి ఈ స్త్రీని అనుసరించి తీవ్ర తప్పు చేశామని అర్థమైనది. కావున వారు ఇతర నాయుకులతో సంధి కుదుర్చుకొనిరి. అనంతరం ఒకరు మరొకరి ఖైదీలను విడిచి పెట్టిరి.

తమ సిగ్గుమాలిన ఉద్దేశములలో విఫలం అయినందున సజాహ్ బనూ తమీమ్‌తో కలిసి మదీనా వైపు బయలు దేరెను. అక్కడికి చేరుకొని ఔస్ బిన్ ఖుజైమతో యుద్ధము చేసెను. అందులో ఆమెకు ఓటమి ఎదురయ్యెను. మదీనా వైపు వెళ్ళనని గట్టి సంకల్పము చేసుకున్నచో సజాహ్‌ను విడిచిపెట్టెను.

మదీనాకు వెళ్ళే దారి మూసివేసి వున్నందున సజాహ్ సైన్య నాయకులు ఆందోళనకు గురైరి. ఇక ముందు చేయబోవు చర్యల గురించి సజాహ్‌ను ప్రశ్నించిరి. దానికి సమాధానముగా ఆమె దివ్యవాణి రూపంలో సాహిత్యముతో కూడిన శృతి సిద్ధము చేసి వినిపించెను. మదీనా వెళ్లే రహదారి మూసుకుపోయినను ఎలాంటి చింతించవలసిన విషయము కాదు అని చెప్పి యమామా వెళ్లుటకు ఆదేశించెను. సజామ్ తన సైన్యమును తీసుకొని యమామా చేరుకోగా ముసైలమకు చాలా ఆందోళన కలిగెను. సజాహ్ సైన్యములతో తాను యుద్ధము చేయుటలో నిమగ్నమైనచో తన శక్తి తగ్గిపోవునని, అప్పుడు ఇస్లామీయ సైన్యము తమపై దాడికి దిగును. తద్వారా చుట్టు ప్రక్కల వున్నటువంటి తెగలు కూడ అవిధేయత ప్రకటించునని అతడు భావించెను. ఇది ఆలోచించి అతడు సజాహ్‌తో సంధి కుదుర్చుకోవాలని సంకల్పించెను. ముందుగా ఆమెకు కానుకలు పంపించి, తాను స్వయంగా ఆమెతో భేటీ కావాలని భావిస్తున్నట్లు చెప్పెను. ఆమె భేటి అగుటకు ముసైలమకు అనుమతి ఇచ్చెను.

బనూ హనీఫ వర్గపు 40 మందితో కలిసి మైసలమ సజాహ్ వద్దకు చేరుకొనెను. ఏకాంతంలో ఆమెను కలుసుకొనెను. సజాహ్‌ను పూర్తిగా తన అధీనములో తీసుకొనుటకు తనకు అనుకూలంగా ఆమెను మార్చుకొనుటకు ఇట్లు ప్రతిపాదన చేసెను. మనమిద్దరం పరస్పరం ప్రవక్తుత్వమును పంచుకుందాం. మనము ఇద్దరం భార్యాభర్తలుగా బంధుత్వమును ధృఢపరచుకోవలెను. సజాహ్ ఈ అభిప్రాయమును అంగీకరించెను. మూడు రోజుల వరకు అతని గుడారములో వున్న తర్వాత తన సైన్యము వద్దకు ఆమె తిరిగి వచ్చి తమ సహచరులతో ఇట్లు చెప్పెను. నేను ముసైలమను సత్యముపై పొందాను. అందుకే అతనితో వివాహము చేసుకున్నాను.

అతడు ఏమైనా మెహెర్ ఒప్పుకున్నాడా? అని ప్రజలు ఆమెను అడిగిరి. మెహెర్ విధించలేదని ఆమె బదులిచ్చెను. మీ లాంటి వ్యక్తిత్వము గల వారు మెహెర్ లేకుండా వివాహము చేసుకోవడం సముచితం కాదని కావున మీరు వెళ్లి ముందుగా మెహెర్ విధించుకోవాలని ప్రజలు సూచించిరి. కావున ఆమె ముసైలమ వద్దకు తిరిగి వచ్చి తాను వచ్చిన ఉద్దేశమును తెలిపెను. కనుక బదులుగా ఆమె కొరకు ఇషా, ఫజ్ర్ నమాజులను కుదించి, తర్వాత బందు చేసెను. ఇలాగే యమామ భూముల పన్నుల అర్థ భాగం తాను సజాహ్‌కు పంపుతానని కూడ ఒప్పందము చేసుకొనెను. అనంతరం ఆమె గతం మాదిరిగా బనూ తమీమ్‌లోనే నివాసముండెను. తర్వాత ఆమె పశ్చాత్తాపము వ్యక్తపరచి ఇస్లాం స్వీకరించెను. తుదకు అమీర్ ముఆవియ కరువు సం॥లో ఆమెను ఆమె జాతితో పాటు బనూ తమీమ్‌కు పంపిరి. మృతి చెందే వరకు ఆమె ముస్లింగానే వుండిరి.

హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) కు హజ్రత్ అబూబక్ర్ (రజి) ఇట్లు ఆదేశించెను. తులైహ అసదీ సమస్యను పరిష్కరించిన తర్వాత మాలిక్ బిన్ నువైరతో యుద్ధము చేయుటకు వెళ్లుము. అప్పుడతడు బుతాహ్‌లో నివాసముండెను. వారు బుతాహ్ చేరుకోగా అక్కడ వారికి ఎవరు లభించలేదు. కావున వారు వివిధ సైనికులను

నలు వైపుల పంపించి ఎవరైనా ఎక్కడైనా లభించినచో మొదట ఇస్లాం వైపు ఆహ్వానించవలెనని, సమాధానము ఇవ్వని వారిని బంధించాలని, తిరగబడిన వారిని హతమార్చాలని ఆదేశించిరి. వీటిలోని ఒక సైన్యము మాలిక్ బిన్ నువైరను అతనితో పాటు వున్న బనూ సాలబ బిన్ యర్బూకు చెందిన కొందరి వ్యక్తులను బంధించి తీసుకొని వచ్చెను.

**మాలిక్ బిన్ నువైర హత్య గురించి రెండు రకాల కథనలములు గలవు**

ఒక కథనము ప్రకారము ఆ రాత్రి తీవ్రమైన చలి వుండెను. చలి ఇంకా పెరుగుతుండగా హజ్రత్ ఖాలిద్ (రజి) ఇట్లు సాటింపు చేయించెను. اَدْفِئُوْا اَسْرَاكُمْ (అద్ఫివూ అస్రాకుమ్) అనగా తమ ఖైదీలకు వెచ్చదనం అందించండి. కాని బనుకనాన వర్గములో దీని అర్థము హత్య చేయండని అగును. సైనికులు ఈ పదమును స్థానిక సామెత ప్రకారం అర్థము చేసుకొని వారందరిని హత్య చేసిరి. అల్లరి ఆహాకారము వినబడగా హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ తమ గుడారము నుండి బయటకు వచ్చిరి. కాని అప్పటికే సైనికులు తమ వద్ద వున్న ఖైదీలందరిని హతమార్చిరి. ఇప్పుడు చేసేదేమి లేక ఇట్లనిరి. అల్లాహ్ చేయదలచిన విషయమును ఎవరు నివారించలేరు.

మరొక కథనము ప్రకారము మాలిక్ బిన్ నువైరను హజ్రత్ ఖాలిద్ (రజి) తన వద్దకు పిలుచుకొనిరి. సజాహ్‌కు సహకరించుట, జకాత్ నిలువరించట గురించి అతనిని హెచ్చరించి, అతనికి ఇట్లు చెప్పిరి. జకాత్, నమాజ్ విడదీయరాని విషయములని నీకు తెలియదా? మీ నాయకుల అభిప్రయాము ఇలాగే వుండెను. అనగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనే బదులు మీ నాయకుడు అని అనెను. హజ్రత్ ఖాలిద్ (రజి) ఇట్లనిరి. వారు మాకు మాత్రమే నాయకులా, మీకు నాయకులు కాదా? అతని తల నరికి వేయాలని వారు (రజి) హజ్రత్ జిరార్ (రజి)ను ఆదేశించిరి.

చరిత్రలోని కథనముల ప్రకారము ఈ విషయము గురించి అబూ ఖతాదహ్ (రజి) ఖాలిద్ (రజి)తో మాట్లాడిరి. వారిద్దరి మధ్య చర్చ జరిగినది. హజ్రత్ ఖాలిద్ (రజి)తో విభేదిస్తు అబూ ఖతాదహ్ (రజి) సైన్యమును వీడుతు హజ్రత్ అబూబకర్ (రజి) వద్దకు చేరుకొని, ముస్లిం అయినను మాలిక్ బిన్ నువైరను ఖాలిద్ (రజి) హత్య చేశారని ఫిర్యాదు చేసిరి. సైనికాధికారి అనుమతి లేకుండా సైన్యమును విడిచి వచ్చినందుకు అబూ ఖతాదహ్ (రజి)పై హజ్రత్ అబూబకర్ (రజి) తీవ్రంగా ఆగ్రహించి, వెంటనే తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించిరి. ఈ విషయము గురించి తబ్రీ చరిత్రలో మరింత వివరములు ఇట్లు గలవు. హజ్రత్ ఉమర్ (రజి) వెళ్లి హజ్రత్ అబూబకర్ (రజి)తో ఇట్లు విన్నవించుకొనిరి. ఖాలిద్ (రజి) ఒక ముస్లిం హత్యకు బాధ్యులు. ఇది రుజువు కాకున్నను వారిని బంధించుటకు తగిన ఆధారాలు మాత్రం లభించాయి. అనగా హత్య జరిగిన విషయము మాత్రం నిజమే. ఈ విషయములో హజ్రత్ ఉమర్ (రజి) చాలా పట్టుబట్టిరి. ఎందుకనగా హజ్రత్ అబూబకర్ (రజి) ఎప్పుడైనా తమ సిబ్బందిని, సైనిక నాయకులను బంధించేవారు కాదు. అందుకే వారిట్లు సమాధానమిచ్చిరి. ఓ ఉమర్! ఈ విషయములో మౌనము పాటించుము. ఖాలిద్ బిన్ వలీద్‌తో అనుకోకుండా పొరపాటు జరిగినది. నువ్వు అతని గురించి ఏమియును మాట్లాడకు. అనంతరం హజ్రత్ అబూబకర్ (రజి) దియ్యత్ (నష్టపరిహారం) చెల్లించిరి. హజ్రత్ అబూబకర్ (రజి) ఉత్తరము వ్రాసి తన వద్దకు రావాలని ఖాలిద్ (రజి)కు వార్త పంపిరి. వచ్చిన తర్వాత వారు సంఘటన పూర్తి వివరములు తెలిపి, క్షమాపణ కోరినారు. వారు (రజి) వారి క్షమాపణను అంగీకరించారు.

షరహ్ ముస్లింలో ఇమామ్ నువవీ రహిమహుల్లా ఇట్లు తెలిపిరి. మాలిక్ బిన్ నువైర గురించి హజ్రత్ అబూబకర్ (రజి) మొత్తం విచారణ చేయించారు. చివరికి అతని హత్య ఆరోపణ విషయములో ఖాలిద్ బిన్ వలీద్ నేరస్తులు కాదనే ఫలితమునకు చేరుకొనిరి. తాము ఖలీఫా అయినందుకు ఇతరుల కంటే వారికి ఈ విషయములో చాలా ఎక్కువ అవగాహన, జ్ఞానము కలిగి వుండిరి. అంతేకాక వారి విశ్వాసము కూడ అందరికంటే

ఎక్కువ బలంగా వుండెను. ఖాలిద్ (రజి) విషయములో వారు (రజి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించిరి.

హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) గురించి చేయబడే మరో విమర్శ ఇట్లు కూడ చేయబడెను. వారు (రజి) యుద్ధము జరుగుతుండగానే హతుని భార్య ఉమ్మె తమీమ్ లైలా బిన్తె మిన్‌హాల్‌తో వివాహము చేసుకున్నారు, కనీసం నియమిత కాలము ముగిసే వరకు కూడ నిరీక్షించలేదు. ఈ విమర్శకు సమాధానంగా హజ్రత్ షాహ్ అబ్దుల్ అజీజ్ ఢిల్లీ ఆధారంగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లు వివరించారు. వాస్తవానికి ఈ సంఘటనే కల్పితమైనది. మాలిక్ బిన్ నువైర చాలా కాలము క్రితమే ఆమెకు విడాకులు ఇచ్చెను. గత మూర్ఖత్వ ఆచారము ప్రకారము అతడు ఆమెను ఇంట్లోనే వదిలిపెట్టెను. ఇదే మూర్ఖత్వ ఆచారమును ఖండించుటకే పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ క్రింది సూక్తి అవతరించినది. وَاِذَا طَلَّقْتُمُ النِّسَآءَ فَبَلَغْنَ اَجَلَهُنَّ فَلَا تَعْضُلُوْهُنَّ (అల్ బఖరహ్:233) అనగా మీరు స్త్రీలకు విడాకులు ఇచ్చినప్పుడు వారు తమ నియమిత కాలమును పూర్తి చేసుకొని సభ్యమార్గమున పరస్పర అంగీకారముతో భర్తలను వివాహమాడినచో వారిని ఆపకుడు. కావున ఆ స్త్రీ విడాకుల గడువు ఎప్పుడో పూర్తి అయినది. వివాహము ధర్మబద్ధమయ్యెను. ఎందుకనగా అతను విడాకులు ఇచ్చి కేవలం ఇంట్లో పెట్టుకొనెను.

హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ బనూ హలీఫాపై దాడి చేయుటకు యమామా వెళ్తున్న విషయము గురించి ఇట్లు ప్రస్తావన గలదు. అసద్, ఘత్ఫాన్, మాలిక్ బిన్ నువైర మొదలగు వారిని ఓటమికి గురి చేసిన తర్వాత యమామా వెళ్లవలెనని హజ్రత్ అబూబక్ర్ (రజి) చాలా గట్టిగా ఆదేశించిరి. షరీక్ బిన్ అబ్దహ్ కథనము ఆధారంగా సంక్షిప్త వివరములు ప్రస్తావించిన తర్వాత యమామా యుద్ధ వివరములు ఇన్‌షా అల్లాహ్ తర్వాత ప్రస్తావించబడునని హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఖుత్బా చివరలో తెలిపిరి.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మఁయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమఁయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

| BOOK POST (PRINTED MATTER) | |
|---|---|
| From, | To, |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |